పల్లెలకందని ఆర్టీసీ సేవలు..

- బస్సుల సౌకర్యం లేక ప్రయాణికులు అవస్థలు
- పలు గ్రామాలకు బస్సులు రాని వైనం
- 'మహాలక్ష్మి' పథకానికి దూరమవుతున్న మహిళలు


కథలాపూర్ బస్టాండ్ వద్ద బస్సు ఎక్కేందుకు ఎగబడుతున్న ప్రయాణికులు

కథలాపూర్: ఆదాయం రావడంలేదనే సాకుతో ఆర్టీసీ బస్సులు నడిపించకపోవడంతో కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తమకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మహాలక్ష్మీ పథకం వినియోగించుకోలేక పోతున్నామని మహిళలు అంటున్నారు. ప్రైవేట్ వానాలల్లో అధిక ఛార్జీలు చెల్లించి ప్రయాణం చేస్తున్నామని వాపోతున్నారు.

కథలాపూర్ నుంచి 8 రూట్లలో బస్సులు..
కథలాపూర్ మండలకేంద్రం మీదుగా సుమారు 8 రూట్లలో బస్సులు నడుస్తున్నాయి. మండల ప్రజలు వివిధ అవసరాలకు సమీపంలో ఉన్న కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలకు వెళ్లి వస్తుంటారు. కోరుట్ల- వేములవాడ రూట్‌లో ప్రతిరోజు యథావిధిగా బస్సులు నడిపిస్తున్న అధికారులు.. కొన్ని గ్రామాలకు వెళ్లే బస్సులను నెలరోజులుగా బంద్ చేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వివిధ గ్రామాలకు వెళ్లాలంటే అష్టకష్టాలు పడుతున్నారు.

బస్సులు రాని గ్రామాలు ఇవే..
మండలంలోని దూలూర్, చింతకుంట, రాజారాం తండా, భూషణరావుపేట, పెగ్గెర్ల, ఊట్‌పెల్లి, కోనాపూర్ గ్రామాలకు నెల రోజుల నుంచి బస్సులను రద్దు చేశారని ప్రజలు పేర్కొన్నారు. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ఆటోలు, జీపులు చార్జీలు ఇష్టమొచ్చినట్లు వసూళ్లు చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. తాండ్ర్యాల మీదుగా గంభీర్‌పూర్‌కు బస్సు వెళ్తున్నప్పటికీ ఆ బస్సులో రద్దీ ఉండటంతో తాండ్ర్యాలలో ఆపడంలేదని ప్రజలు పేర్కొన్నారు. వివిధ అవసరాలకు వేరే గ్రామాలకు వెళ్లితే రాత్రి వేళల్లో ఇంటికి చేరడానికి అష్టకష్టాలు పడాల్సిందేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల గురించి ఆయా గ్రామస్తులు ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నా స్పందన కరువైందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.


ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న తాండ్ర్యాల గ్రామ మహిళలు (ఫైల్)

బస్సు సౌకర్యం కల్పిస్తాం

కథలాపూర్ మండలంలోని గ్రామాల్లో రూట్లను పరిశీలించి బస్సు సౌకర్యం కల్పించే విషయంలో తగు చర్యలు తీసుకుంటాం. పాఠశాలలకు, కళాశాలలకు ఆర్టీసీ అధికారులను పంపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా అవగాహన కల్పిస్తాం. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నదే మా లక్ష్యం. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సహకరించాలి. - మనోహర్, ఆర్టీసీ డీఎం, కోరుట్ల

సమయానుసారం బస్సులు నడిపించాలి



ఆర్టీసీ బస్సులకు ఆదాయం రావాలంటే గ్రామాలకు సమయానుసారం బస్సులు నడపాలి. ఆయా గ్రామాలకు ఉదయం పూట బస్సులు రాకపోవడంతో బంధువుల ఊర్లకు, పట్టణాలకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతుండ్రు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని అధికారులు చెబుతుండ్రు. బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో ఎక్కువ డబ్బులు వెచ్చించి ప్రయాణిస్తున్నాం.

- తీట్ల శంకర్, భూషణరావుపేట

బస్సులు లేక ఆటోల్లో ప్రయాణం



మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణం అంటే సంబరపడ్డాం. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే గ్రామాలకు అదనంగా బస్సు సౌకర్యం కల్పించకపోవడం దారుణం. తాండ్ర్యాల గ్రామస్తులు ప్రతీరోజు ఆర్టీసీ బస్సులో ప్రమాదకరంగా ఫుట్‌బోర్డు ప్రయాణం చేయాల్సి వస్తుంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలి.

- బాల్క రష్మిత, తాండ్ర్యాల

కొనసాగుతున్న బడిబాట


కుమ్మరి పల్లిలో సామూహిక అక్షరాభ్యాసం


గోదూర్‌లో సామూహిక అక్షరాభ్యాసం

రాయికల్/కథలాపూర్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్: ప్రభుత్వ పాఠశాలల ప్రవేశాల సంఖ్య పెంపే లక్ష్యంగా చేపట్టిన బడిబాట కొనసాగుతోంది. జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పలు పాఠశాలల్లో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. రాయికల్ మండలం కుమ్మరిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంపీవో సుష్మ, ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో మధు, పెగడపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో ఎంఈవో సులోచన, బీర్‌పూర్ మండలం తుంగూర్ పాఠశాలలో ఎంఈవో నాగభూషణం, సీడీపీవో వాణిశ్రీ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి మండలంలోని రాయపట్నం, రామయ్యపల్లె గ్రామాల్లో ఎంఈవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక అక్షరభ్యాసం చేయించారు.

ప్రత్యేక పథకాలు అందించాలి

మల్లాపూర్: నిరుపేద విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు అందించాలని అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చింతల రాజేశ్వరచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మానాల నాగయ్య, ప్రధాన కార్యదర్శి కుషన్‌పెల్లి రజనీకాంత్, కోశాధికారి సంకోజి చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు పడాల నరేశ్‌చారి, కోశాధికారి వెల్ది శ్రీకాంత్‌చారి, మల్లాపేవిశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దొంతి సుభాష్, కోశాధికారి పిప్పోజి నర్సయ్య, మండల నాయకులు సంకోజి రాజేందర్, పోలాస రాజయ్యచారి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజేశ్వరచారి

ప్రకృతి సిద్ధ ఎరువుతో వ్యయాలు తగ్గుతాయి
కోరుట్ల రూరల్: పకృతి సిద్ధంగా లభ్యమయ్యే ఎరువులతో పంట సాగు వ్యయం తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి నాగమణి అన్నారు. మండలంలోని ధర్మారంలో వ్యవసాయ శాఖ, జన వికాస స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏవో నాగమణి, కో ఆర్డినేటర్ మనీషా ఏఈఓ శ్రీహరి ఏఎంసీ డైరెక్టర్ బాపురెడ్డి, రైతులు పాల్గొన్నారు.

▶ **సంఘం అభివృద్ధి చేసుకోవాలి**
పెగడపల్లి: పాల ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు, రైతుల సమష్టి కృషితో సంఘాన్ని బలోపేతం చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని నా బార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్ అన్నారు. మండలంలోని రాజరాం పల్లిలో పాల కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాబార్డ్ జీఎం గణపతి, డీడీఎంలు జయప్రకాశ్, దిలీప్ చంద్ర, సంఘం చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

▶ **మహిళా కార్మికులకు వైద్య పరీక్షలు**
మెట్‌పల్లి: పట్టణంలోని మెప్మా భవనంలో శుక్రవారం మహిళా సంఘ సభ్యులకు, మహిళా కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్ డాక్టర్ వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

▶ **మహిళలు పరీక్షలు చేయించుకోవాలి**
జగిత్యాల: ప్రతీ మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు. పారిశుధ్య కార్మికులు, మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు, మెప్మా ఏవో శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

▶ **15 వరకు స్పోర్ట్స్ స్కూల్ ఆన్‌లైన్ గడువు**
జగిత్యాలరూరల్: స్పోర్ట్స్ స్కూల్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 15 వరకు గడువు ఉందని ఎంఈవో గాయత్రి తెలిపారు. రూరల్ మండలంలోని క్రీడాకారులు నాల్గో తరగతి ప్రవేశానికి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కోసం ఈనెల 15 సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఈనెల 16 నుంచి 19 తేదీల్లో రూరల్ మండలంలో క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు.

▶ **కోడలిపై మామ దాడి.. కేసు నమోదు**
గొల్లపల్లి: మండలంలోని గుంజపడుగు గ్రామ శివారులో జరిగిన భూ వివాదంలో అగ్గిమల్ల గ్రామానికి చెందిన సట్ల లతపై చిన్న మామ సట్ల నారాయణ గొడ్డలితో దాడి చేసిన ఘటన గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సట్టలత చిన్నమామ సట్ల నారాయణతో భూ వివాదం ఉంది. శుక్రవారం సాయంత్రం ఇద్దరి మధ్య మరోసారి వివాదంచోటు చేసుకుంది.ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన నారాయణ గొడ్డలితో లత తలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుత్రికి తరలించగా చికిత్స పొందుతుంది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

కోరుట్లటౌన్: పట్టణంలోని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, మహిళా సంఘాల సభ్యులకు స్థానిక మహిళా స్వశక్తి భవనంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురి: మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. మెప్మా, జిల్లా వైద్య బృందం సహకారంతో కార్మికులు, స్వయం సహాయక సంఘాలు, స్త్రీల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, మేనేజర్ గంగాధర్, వైద్యులు అస్మాతరుణం,శ్రీకాంత్, శ్రీనివాస్, శాంతిశ్రీ దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు చోరీ

జగిత్యాలక్రైం: జగిత్యాల పట్టణంలోని బంజరిదొడ్డి ప్రాంతానికి చెందిన వసంతరావు ఈనెల 11న తన ఇంటి ముందు ద్విచక్ర వాహనాలను పార్క్ చేయగా దొంగలు ఎత్తుకెళ్లారు. ఈనెల 3న అరవింద్‌నగర్‌కు చెందిన రాజ్‌కుమార్ తన ఇంటి ముందు ద్విచక్ర వాహనం పార్క్ చేయగా దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గీత తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

జగిత్యాలక్రైం: పట్టణంలో పోలీసులు విస్తృత వాహనాల తనిఖీచేపట్టగా ఇటీవల బోడగల్ల శేఖర్ అతిగా మద్యం వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిపై కేసు నమోదు చేశారు. శుక్రవారం అతన్ని హెడ్‌కానిస్టేబుల్ రాజేశ్వర్‌రావు కోర్టులో ప్రవేశ పెట్టగా సెకెండ్ అడిషనల్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నాలుగు రోజుల జైలుశిక్ష విధించారని పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు.

వెటర్నరీ ఫోరం నూతన కమిటీ
జగిత్యాల:టీఎన్జీవోస్ వెటర్నరీ ఫోరం నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా ఆనంద్, కార్యదర్శిగా గణేశ్, గౌరవ అధ్యక్షుడిగా రాజేశ్, కోశాధికారిగా రమణ, ఉపాధ్యక్షులుగా రూప, రవి, ప్రశాంత్, అజాంఖాన్, నాగరాజు, గంగాధర్, సంతోష్ ఎన్నికయ్యారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని పొరండ్ల, బాలపల్లి, కండ్లపల్లి, హన్మాజీపేట, కన్నాపూర్ గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు.

రాయికల్: మండలంలోని అల్లీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని అల్లీపూర్, కిష్టంపేట, సింగరావుపేట, శ్రీరాంనగర్, కుర్మపల్లిలో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, రాయికల్ సబ్‌స్టేషన్ పరిధిలోని మైతాపూర్, కుమ్మరిపల్లి, రాయికల్ పట్టణంలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ సిందూర్ శర్మ, ఏఈ తుమ్మల నవీన్ తెలిపారు.

మల్యాల: మండలంలోని మల్యాల, తక్కళ్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని మల్యాల, ముత్యంపేట, రాజారం, నూకపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మానాల గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఏఈ దయానంద్ తెలిపారు.

క్లుప్తంగా

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నర్సింగరావు


పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, మంత్రి వివేక్‌తో నర్సింగరావు

కోరుట్ల: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం కలిశారు. మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు నర్సింగరావు తెలిపారు.

మంత్రికి శుభాకాంక్షలు
మెట్‌పల్లి: మంత్రిగా నియమితులైన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

జీవన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాయికల్: రాయికల్ బల్దియాకు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, అనురాధ, నాయకులు కొయ్యడి మహిపాల్‌రెడ్డి, మహ్మద్ షాకీర్,తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

కథలాపూర్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ జీవిత చరిత్రను ఒక ప్రస్థానం పేరుతో రచించిన పుస్తకాన్ని కథలాపూర్‌లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం, మంత్రిగా రాష్ట్రాభివృద్ధికి చేసిన సేవలను పుస్తకంలో ప్రస్తావించారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మాల నాయకులు


మంత్రితో మాల సంఘం నాయకులు

పెగడపల్లి: మంత్రి వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా మాల మహానాడు సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు సంఘం జిల్లా నాయకులు మాకయదరి శ్రీహరి, మద్దెల నారాయణ, ఉరుమట్ల లక్ష్మన్, మేకల రాజు, బత్తుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు


ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఏవో

రాయికల్: నిబంధనలు అతిక్రమించి ఎరువుల విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఏవో ముక్తేశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో తప్పనిసరిగా స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని, లైసెన్స్ కాపీలను విక్రయ కేంద్రాల్లో ప్రదర్శించాలని సూచించారు. ధరల పట్టికను రైతులకు కన్పించేలా ఉంచాలని ఆదేశించారు.

సెల్‌ఫోన్ అప్పగింత
మల్యాల: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టుకు వచ్చిన భక్తుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను శుక్రవారం ఏఎస్సై శ్రీనివాస్ బాధితుడికి అందజేశారు. కరీంనగర్‌లోని ఎల్ఎండీ తిమ్మాపూర్‌కు చెందిన మాతంగి రమేశ్ మూడు రోజుల క్రితం అంజన్న దర్శనం కోసం వచ్చి సెల్‌ఫోన్ పోగొట్టుకోగా, శుక్రవారం బాధితుడు రమేశ్‌కు ఏఎస్సై శ్రీనివాస్ సెల్‌ఫోన్ అందజేయగా, ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



ధర్మపురి: పట్టణంలోని బస్టాండుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనున్న డ్రెయినేజీ పూడిక తీత లేక దుర్గంధం వెదజల్లుతోంది. పుణ్యక్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. గత కొన్ని రోజులుగా పూడిక తీయకపోవడంతో దుర్వాసం వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి డ్రెయినేజీని శుభ్రం చేయించి, బిల్లలు ఏర్పాటు చేయాలని కోరారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజశేఖర్, బల్దియా కమిషనర్, ధర్మపురి సెల్:6304101019

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.
మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

విమాన ప్రమాద మృతులకు నివాళి



ఇందిరాభవన్ నుంచి ఊరేగింపుగా వస్తున్న జీవన్‌రెడ్డి, నాయకులు

జగిత్యాలటౌన్: విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి శుక్రవారం తహసీల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఇందిరాభవన్ నుంచి కొవ్వొత్తులతో ర్యాలీగా తహసీల్ చౌరస్తాకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు మృతులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లాపూర్: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు శుక్రవారం మండలంలోని చిట్టాపూర్‌లోని గాంధీ కూడలి వద్ద యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి సభ్యులు విష్ణువర్ధన్ రాజు, బోడ శేఖర్, నేరేళ్ల లక్ష్మీనారాయణ, చౌదరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మృతులకు సంతాపం
రాయికల్: అహ్మదాబాద్‌లో విమాన ప్రమాద ఘటనలో మృతిచెందిన మృతులకు శుక్రవారం రాయికల్‌లోని మదీన మసీద్ కమిటీ ఆవరణలో మైనార్టీలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహ్మద్ షాకీర్, సద్దామ్ హుస్సేన్, అస్లాం, వాసుమియా, ఇర్ఫాన్ అలీ, సమీర్, అక్రమ్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

రాయికల్: భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూభారతి సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ నాగార్జున అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.

మల్లాపూర్: మండల వ్యాప్తంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 924 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గుండంపల్లి, రత్నాపూర్ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు.

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 1478 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సుజాత తెలిపారు.

కోరుట్ల రూరల్: భూ బారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణ చైతన్య అన్నారు.మండలంలోని అయిలాపూర్‌లో శుక్రవారం రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరించారు.


అయిలాపూర్‌లో అర్జీలు తీసుకుంటున్న తహసీల్దార్

ఉపాధ్యాయుల చేయూత

రాయికల్: రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలుగా పనిచేస్తున్న పడాల శాంతమ్మ క్యాన్సర్‌తో బాధపడుతుండగా శుక్రవారం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.21 వేల ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి
ఇబ్రహీంపట్నం: రైతు భరోసా రాని వారు, కొత్తగా పట్టాదార్ పాస్‌పుస్తకం పొందిన వారు రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చెక్కు అందజేత
సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ముత్తునూరి రాజనర్సయ్య అనే వ్యక్తి మృతిచెందగా, బాధిత కుటుంబానికి మంజూరైన రూ. 2 లక్షల చెక్కును శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రేమానంద్ అందజేశారు. రాజనర్సయ్య రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడని, పీఎంజేజేబీవై బీమా కలిగి ఉండడంతో ఆ కుటుంబానికి చెక్కు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం
కథలాపూర్: మండలంలోని విద్యార్థులు క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18న కథలాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో ఎంపిక చేస్తామన్నారు.

మల్యాల: మండలంలోని విద్యార్థిని, విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి ప్రవేశానికి ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5గంటల్లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి జయసింహారావు తెలిపారు. ఎంపిక పోటీలు ఈ నెల 18న తాటిపల్లి బాలికల గురుకుల కళాశాల నిర్వహించనున్నామని తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు పరిశీలన
సారంగాపూర్: మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని శుక్రవారం ఎంపీడీవో చౌడారపు గంగాధర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భీంరెడ్డిగూడెం, రేచపల్లి గ్రామాల్లో ఇళ్లు మంజూరైన ఇళ్ల నిర్మాణ స్థలాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఇళ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు ఉన్నారు.